# పద్మనాయక చరిత్ర

## చారిత్రక సాంఘిక పరిశోధన గ్రంథము

**కోటగిరి వెంకట నరసింహ సత్యనారాయణరావు**

(బుచ్చినాయనగారు)

ఎమెస్కో

# యవనిక

ఆంధ్రదేశ చరిత్రయందు పద్మనాయకుల ప్రశస్తి తెగిన ముత్యాల సరమువలె అందందు కానుపించును. చారిత్రక విషయములు చూచునప్పుడు ఆయా ముత్యములను సూత్రమునకు కూర్చి చూచి ఆనందింపవలెనను కోర్కె కలుగుట సహజము. చెదరి మరుగున పడిన ముత్యములు కొన్ని తిరిగి సూత్రమునకు చేరుట అదృష్టము.

మహాపద్మనందుని సంతతివారైన పద్మనాయకులు తెలుగు దేశమునకు వచ్చి వెలి - మలవారు - కొండకవతలవారు (ఉత్తర దేశీయులు) అగుటచే క్రమమున వెలమవారని పిలువబడుచు తెలుగు వారిలో లీనమైరి. క్షాత్త్రజాతీయులైన కారణమున శస్త్రజీవులుగ సార్వభౌముల కొలువులలో విఖ్యాతి గడించిరి.

పలనాటి చరిత్రయందు పద్మనాయకుల పాత్ర ప్రధానమైనది. రేచర్ల బ్రహ్మనాయుడు నేటికిని పలనాటి కృష్ణుడని కొలువబడుచున్నాడు. బాలచంద్రుడు, మాంచాల తెలుగువారికి ఆదర్శ ధ్రువతారలు.

కాకతీయ సామ్రాజ్య స్థాపనకు పూర్వము వీరు దక్షిణ దేశ సార్వభౌములయిన చోళుల, పాండ్యుల కొలువులో నున్నట్లు బిరుదావళులు తెలుపుచున్నవి. శాక్తేయ పూజాకాలమున వెలమవారు కొల్చిన దేవత 'వెలామ" యైనదందురు.

పద్మనాయకుల తోడ్పాటుతో కాకతీయులు 300 సంవత్సరములు (క్రీ.శ. 1000-1323) శత్రు దుర్నిరీక్ష్యముగ తెలుగుగడ్డ నేలిరి. పద్మనాయకుల శౌర్య మెంతో అందుకు తోడ్పడినది. కాకతీయ భానుడని పేరువడసిన రెండవ ప్రతాపరుద్ర చక్రవర్తి అపజయముతో తురుష్క సేనలు ఆంధ్రదేశమెల్ల నల్లకల్లోలము చేసినవి. ఆనాటి ఆంధ్రసామ్రాజ్య వైభవమెల్ల అంతటితో అంతరించినది. వెలమ నాయకులలో ముఖ్యులెల్ల ఆంధ్రసామ్రాజ్య రక్షణకై ఓరుగల్లు కోటతోపాటు ఆహుతి యయిరి.

కాకతి రుద్రుని కాలమునుండి డెబ్బదేడు (77) గోత్రములు గల పద్మనాయక వీరులు సామ్రాజ్యమునకు పట్టుగొమ్మలై ఖ్యాతి వహించిరి. రేచర్ల దామానాయకుడు, ప్రసాదిత్య నాయకుడు, సింగమ నాయుడు పైశాల వంశ మూలపురుషుడు పోతుగంటి మైలి, ఖండ్యారావు, విరియాల యెఱ్ఱన, విప్పర్ల బసవన్న మున్నగువారు మనకుఁ దెలియుచున్నారు.

# విషయసూచిక

## మొదటి భాగము


| | |
|---|---|
| పద్మనాయక – వెలమవారు | 31 |
| పలనాటి చరిత్ర – పద్మనాయకులు | 42 |
| గోత్రములు – బిరుదులు | 51 |
| కాకతీయ సామ్రాజ్యము | 73 |
| జల్లిపల్లి పోరాటము | 81 |
| పద్మనాయక సామ్రాజ్యము – రాచకొండ | 93 |
| పైశాల పద్మ నాయకులు | 110 |
| ముసునూరు నాయకులు | 121 |
| ప్రాచీన విప్పర్ల పద్మనాయకులు | 135 |
| ప్రాచీన ఇనగాల గోత్ర ప్రశస్తులు | 138 |
| పద్మనాయక ఘనుఁడు గజరావు తిప్పయ | 145 |
| పద్మనాయక రాజన్యుల బిరుదావళులు | 147 |
| పద్మనాయక ప్రభువుల శాసనములు | 167 |


## రెండవ భాగము – సంస్థానములు


| | |
|---|---|
| వేంకటగిరి సంస్థానము | 193 |
| జటప్రోలు సంస్థానము | 208 |
| పిఠాపురం సంస్థానము | 214 |
| బొబ్బిలి సంస్థానము | 233 |
| మైలవరము సంస్థానము | 256 |
| ఉల్లిపాలెము జమీందారులు సంస్థానము | 260 |
| నూజివీటి సంస్థానము | 262 |
| గురజ (చార్ మహల్) సంస్థానము సంస్థానము | 287 |
| పాల్వంచ – భద్రాచలము సంస్థానము | 291 |

| | |
|---|---|
| పర్తియాల (జుజ్జూరు) సంస్థానము | 298 |
| నరసారావుపేట సంస్థానము | 304 |
| రాచూరు – రేపల్లె సంస్థానము | 317 |
| శ్రీకాళహస్తి సంస్థానము | 321 |
| ముత్యాలపాడు – పెదపవని సంస్థానము | 330 |
| తిరువూరు సంస్థానము | 332 |
| సర్ దేశాయి – సర్ దేశ్‌ముఖులు సంస్థానము | 337 |
| చెలికానివారు, కోటగిరివారు, చింతపట్లవారు, ఇనుగంటివారు, కందిమళ్లవారు, దామెరవారు, మున్నగువారు | 339–350 |
| పద్మనాయకుల సంప్రదాయములు, జాతీయ క్రీడలు | 351–360 |

**మూడవ భాగము – ఆధునిక ప్రఖ్యాతులు**

| | |
|---|---|
| మద్రాసు ప్రధాని – పానుగంటి రామారాయణింగారు | 363 |
| ఆంధ్ర భోజులు – పితాపురం మహారాజాగారు | 371 |
| సర్వజ్ఞ శేఖరులు – వేంకటాద్రి అప్పారావుగారు | 382 |
| మద్రాసు ప్రధాని – బొబ్బిలి రాజాగారు | 398 |
| స్వాతంత్ర్య సమర రథికులు కోటగిరి వెంకట కృష్ణారావుగారు | 413 |
| మహామనీషి యం.ఆర్. అప్పారావుగారు | 420 |
| సమైక్య ఆంధ్రసారథి – జలగం వెంగళరావుగారు | 432 |
| ఉపముఖ్యమంత్రి – జె.వి. నరసింగరావుగారు | 443 |
| మేజర్ జనరల్ – రావు మాధవరావుగారు | 448 |

**అనుబంధము**

| | |
|---|---|
| మరికొందరు ప్రఖ్యాతులు, ప్రతిభావంతమైన క్రీడాకారులు, జాతిసేవా సంస్థలు | 457–527 |

# పద్మనాయక రాజ్యము

## రాచకొండ

## ఆంధ్ర దేశాధీశ్వర రేచర్ల అనపోతానాయుడు

## వారి సమకాల రాజ్యములు



# పద్మనాయక-వెలమవారు

మ. “అకలంకంబయి శౌర్యధుర్యమయి శౌర్యంచద్దయాధన్యమై
కకుభావేల్లిత కీర్తిపూర్తియయి రంగద్వైరి పాళీ భయా
నకమై విద్యకుఁ దావలంబయి వదాన్య స్ఫీతమై పద్మనా
యక వంశంబు ధరిత్రి పెంపెసఁగు వెల్మాఖ్యాతకంబై కడున్.”

(చంద్రహాస విలాసము)

కాకతీయరాజ్య ప్రారంభము. అంతకు పూర్వమునుండియే పద్మనాయకులు విఖ్యాత శౌర్యోపజీవులై ప్రఖ్యాతిగాంచినట్లు చారిత్రకాధారములు స్పష్టముగా కన్పించుచున్నవి. కాకతిరాజ్య స్థాపనాచార్యులుగ, సేనానులుగ, సామంతులుగ, కవి, పండిత, కళాపోషకులుగ కీర్తి నార్జించిరి.

పద్మనాయకులు, వెలమవారు పర్యాయపదములు. ఆంధ్ర-తెలుగు వంటి పర్యాయ పదములే వెలమ-పద్మనాయక పర్యాయ పదములు. డెబ్బదియేడు గోత్రముల పద్మనాయకులు, వెలమదొరలు, వెలమవారు, రాచవెలమలు పద్మనాయకుల పర్యాయపదములు.

వెలమలలో దశవిధ వెలమలు కలరు. అందు పద్మనాయక వెలమవారు ప్రధానమైన శస్త్రజీవులుగా ఘనత గాంచిరి. వారు డెబ్బది ఏడు గోత్రముల కధినాయకులై కాకతీయ సామ్రాజ్య రక్షణభారము వహించి విఖ్యాతి నార్జించిరి.

గీ. “తారకలలోన గ్రహరాజు వేఱయైన
భాతి దశవిధ వెలమలఁ బాయఁద్రోసి
సప్తసప్తతి పద్మజ సముదయంబు
పద్మనాయకులనఁగను బ్రబలె జగతి.”

పద్మనాయకులు పదకొండు గణములుగా, గణము ఏడు గోత్రముల చొప్పున డెబ్బది ఏడు “సప్తసప్తతి” గోత్రజులు.